# ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 20 డిసెంబర్ 2024 , పేజీలు 06


# ఇందూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

- ఆరోగ్య అలవాట్లను అలవరుచుకోవాలి
- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- పొగాకు,తంబాకు,గుట్కా లాంటివి తినకూడదు
- అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ
- ఇందూర్ పల్లి గ్రామస్తులకు రగ్గులు, స్వెట్టర్లు, మఫ్లర్ లను పంపిణీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్:**

భీమ్ పూర్ మండలంలోని ఇందుర్ పల్లి గ్రామంలోని గ్రామస్తులకు ఇండియన్ డెంటల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో గురువారం రగ్గులు,స్వెట్టర్లు,మఫ్లర్లను జిల్లా పాలనాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్తులకు అందజేశారు.ఇందూరు పల్లి గ్రామానికి జిల్లా పాలనాధికారి మొదటిసారిగా వచ్చినందున గ్రామస్తులు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా



పాలనాధికారి అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులు, గ్రామస్తులకు రగ్గులను పంపిణీ చేసి గ్రామస్తుల నుద్దేశించి మాట్లాడుతూ ఈ ఏడాది అదిలాబాదు జిల్లాలో చలి తీవ్రత అధికంగా ఉందని,ఉత్తరాది నుండి వీస్తున్న చలిగాలులతో చలి తీవ్రత పెరిగిందని, అల్పపీడన ద్రోణి తీరం దాటడంతో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయాని అన్నారు.కొద్దిరోజుల పాటు చలి తీవ్రత ఇలాగే ఉండబోతున్నదని వాతావరణ శాఖ ప్రకటించిందని, దట్టంగా కమ్మేసే పొగ మంచు, అతి శీతల పవనాల నేపథ్యంలో వృద్ధులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని,అత్యవసరమైతేనే బయటకు రావాలని,శీతాకాలంలో వచ్చే ఆనారోగ్య సమస్యల నుండి రక్షించుకోవాలని గ్రామస్తులను కోరారు. భీంపూర్ మండలం అర్లిటిలో 8 డిగ్రీలు ఉందని తెలిపారు.గ్రామస్తులు మంచి అలవాట్లను అలవరుచుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, పొగాకు, తంబాకు, గుట్కా లాంటివి తిని ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని, గ్రామస్తులంతా ఒకటిగా ఉండి ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దాలని ఆన్నారు.గ్రామాల్లో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని, అందుకు గ్రామంలో ఉన్న సమస్యల పై ప్రతిపాదనలు పంపాలని ఎంపిడిఓను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి నరేందర్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షులు సమీయుద్దీన్, మాజీ జడ్పీటీసీ సుధాకర్, మెడికల్ ఆఫీసర్లు, తహసీల్దార్ నలంద ప్రియ, ఎంపిడిఓ, గ్రామ పటేల్ దాదారావు, తదితరులు పాల్గొన్నారు.

# మీకు తోడుగా మేమున్నాం



- ఆదివాసి గ్రామంలో దుప్పట్ల పంపిణీ
- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- సంఘవిద్రోహశక్తులకు ఆశ్రయం కల్పించవద్దు
- జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు

**బెజ్జూర్,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని నాగేపల్లి గ్రామంలో గురువారం పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు గ్రామస్తులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ముందుగా



గ్రామానికి మొదటిసారి ఎస్పీ రావడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున భాజా భజంత్రీలతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు వారిని స్వేచ్ఛగా చదువుకోనివ్వాలని మధ్యలో చదువు మాన్పించకూడదని ఎస్పి అన్నారు.డ్రాప్ అవుట్లు అయినట్లయితే వారి భవిష్యత్తును తల్లిదండ్రులు నాశనం చేసిన వారవుతారని అన్నారు.చదువు కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందని ఇటీవలే గురుకులాల్లో భోజనం నూతన మెనూ ప్రారంభించారని తెలిపారు.అక్కడ విద్యార్థులకు మంచి విద్యతోపాటు నాణ్యమైన భోజనం,అనేక రకాల వసతులను కల్పించిందని తెలిపారు.పిల్లలను బడికి మాన్పించకుండా బడిలో చేర్పించి చదువుకోనివ్వాలని అన్నారు. యువత గంజాయి, మద్యం లాంటి మత్తు పదార్థాలకు బానిస కాకూడదని సూచించారు.వాటి వల్ల భవిష్యత్తు చెడిపోతుందని,కుటుంబాలు రోడ్డు పాలు అవుతాయని అన్నారు.ఆర్థిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అపరిచిత వ్యక్తుల మొబైల్ కాల్ కు స్పందించకూడదని,బ్యాంకు అధికారులమని చెప్పి ఓటీపీలు అడిగినా చెప్పకూడదని లేదా మొబైల్ కు పంపిన లింకులను ఓపెన్ చేయమన్నా అలా చేయకూడదని అన్నారు.ఆర్థిక నేరాలు జరిగినట్లయితే 1930, పోలీస్ సేవల కోసం 100, అత్యవసర వైద్య సేవలకు 108 నంబర్కు ఫోన్ చేయాలనిసూచించారు.అంతేకాకుండా సంఘ విద్రహశక్తులకు ఎవరు ఆశ్రయం కల్పించకూడదని అన్నారు.గ్రామాల్లోకి ఎవరైనా అపరిచితులు వచ్చినట్లయితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. ( మిగితా 2లో )

# జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

సి.ఎం. కప్ -2024 పోటీలలో భాగంగా కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు పోటీలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో కొనసాగుతున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి కీర్తి రాజ్ వీరు, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ.డి. దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరై క్రీడాకారులతో చదరంగం పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సి.ఎం. కప్ -2024 పోటీలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఈ నెల 27వ తేదీ నుండి జనవరి 2, 2025 వరకు రాష్ట్ర స్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు. విద్య, ఉపాధి రంగాలలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,శిక్షకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**

ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం పట్టణంలోని భాగ్యనగర్‌లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సర్వేయర్లు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న తీరును పరిశీలించారు. మొబైల్ యాప్‌లో నమోదు చేసిన వివరాలు దరఖాస్తుదారుల వాస్తవ వివరాలతో సరిపోయాయా లేదా అన్నది గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, దరఖాస్తుదారుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి సమాచారాన్ని సేకరించి మొబైల్ యాప్‌లో పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫొటోతో పాటు వారి ఫొటోను, స్వంత ఇల్లు అయితే నిర్ధారిత డాక్యుమెంట్లు కానీ, ఇంటి పన్ను చెల్లించిన రసీదు లను యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తుదారు చూపిన స్థలం, దాని డాక్యుమెంట్లను యాప్ లో పొందుపర్చాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, తహసిల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# .సమగ్ర మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్:**
ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2.0 పథకంలో ఎంపికైనందున ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర మాస్టర్ ప్లాన్ కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి



రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్-వరంగల్తో కలిసి డ్రోన్ ఏరియల్ సర్వేను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని నివాస, వాణిజ్య, వ్యవసాయ భూముల గుర్తింపు, అభివృద్ధి, ఇతర అంశాల పరిశీలన కొరకు డ్రోన్ ఏరియల్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని మున్సిపాలిటీలు వేగంగా అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సర్వేలో భాగంగా అమృత్ 2.0 సంబంధించి నివేదిక అందిన అనంతరం తదనుగుణంగా మాస్టర్ ప్లాన్లో మార్పులు చేసి సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీ కార్పొరేషన్గా మార్చేందుకు ప్రతిపాదనలు ఉన్నందున డ్రోన్ ఏరియల్ సర్వే ద్వారా భూముల సమాచారం సేకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి రౌఫఖాన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కీర్తి రాజ్వీరు,జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, జిల్లా టౌన్ & కంట్రీ ప్లానింగ్ అధికారి,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అంబేద్కర్ పేరు వింటేనే

# మనువాదుల గుండెల్లో వణుకు పుడుతోంది

**- అందుకే ద్వేష పూరిత వ్యాఖ్యలు**

**- కేంద్ర మంత్రి అమిత్ షాను పదవి నుండి తొలగించాలి**

**- ఎంసిపిఐయు పార్టీ డిమాండ్**

**బెల్లంపల్లి, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**
ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ నిన్న జరిగిన పార్లమెంటు సమావేశంలో కేంద్రమంత్రి అమిత్ షా మాటిమాటికి అంబేద్కర్ అంబేద్కర్ అంటారు అని అనడం చాలా బాధాకరం అని అంబేద్కర్ అంటే ఒక మహోన్నతమైన వ్యక్తిఅని అంబేద్కర్ను ఎవరు కూడా విమర్శించే హక్కు లేదని కేంద్ర మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని మతం పేరుతో మనుషులను విభజించి నిచ్చెన మెట్లతో పైన కూర్చొని మిగత కులాలు మాకు సేవ చేయాలని చెప్పే మనువాద బుద్ధి నిరూపించాడు హోం మంత్రి. అదే మతం అడ్డం పెట్టుకొని మీరు చదువరాదు, మీకు సంపద ఉండరాదు అని ప్రజల బుర్రల్లో మూఢ నమ్మకాలు నూరి పోశారు.90 శాతం దేశ ప్రజలను మతం ముసుగులో మోసం చేశారు. అంబేద్కర్ వల్లే ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజ్యాంగం వచ్చిన తర్వాతే విద్యను పొందారు. అంబేద్కర్ పోరాటం వలనే దేశ ప్రజలు అందరూ చట్టం ముందు సమానమే అనే అవకాశము కల్గింది. అంతకు ముందు దేవుడి పేరు మీద, ధర్మం పేరుతో, అపచారం, అపచారం అంటూ మనల్ని బీసీ ఎస్సీ ఎస్టీ లను చదువరాదు వారికి భూమి మీద హక్కు ఉండరాదు నిచ్చెన మెట్ల లాగా కుల వ్యవస్థ ను నమ్మాలి. అగ్ర కులాలకు రోజు సేవ చేయాలి. అందుకే బ్రాహ్మణ మణువాది అయిన హోం మంత్రి అంబేద్కర్ మీద ఉన్న ద్వేషాన్ని వెళ్లగక్కారు. ఇదే దేవుడు పేరుతో మమల్ని గుడిలో రానివ్వ కుంటే శూద్రులు అని మమల్ని అవమానం, చిత్ర హింసలు చేస్తుంటే ఏ దేవుడు కాపాడ లేదు.చరిత్ర చదివితే తెలుస్తోంది మన పూర్వీకులు ఎన్ని బాధలు పడ్డారో దేశ ప్రజలకు స్వేచ్ఛ ను సమానత్వం బోధించిన బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ పేరును మనువాద మూరు?లకు, ప్రజలందరూ సమానం అనే జ్ఞానం వచ్చే వరకు చెప్తూనే ఉంటామని కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే పదవి నుంచి తొలగించాలని లేనియెడల ఎంసిపిఐయూ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలుచేస్తామని హెచ్చరిస్తున్నాం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి రమేష్, అరపెల్లి సతీష్, వెల్తురు సురేష్, తదితరులు పాల్గొన్నారు.




# మీకు తోడుగా మేమున్నాం - జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు

మొదటి పేజీ తరువాయి..



ఆర్థిక నేరాలు జరిగినట్లయితే 1930,పోలీస్ సేవల కోసం 100,అత్యవసర వైద్య సేవలకు 108 నంబర్కు ఫోన్ చేయాలని సూచించారు.అంతేకాకుండా సంఘవిద్రహశక్తులకు ఎవరు ఆశ్రయం కల్పించకూడదని అన్నారు.గ్రామాల్లోకి ఎవరైనా అపరిచితులు వచ్చినట్లయితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.సమావేశం అనంతరం గ్రామంలోని నిరుపేదలకు నిత్యవసర సరుకులు,దుప్పట్లను,యువకులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు.తనకు ఆదివాసులు అటే ఎంతో అభిమానమని వారి ఉన్నతి కోసం తోడ్పటును అందిస్తామని తెలిపారు.ఆదివాసి గ్రామాల ప్రజలకు రోడ్ల సౌకర్యం లేక విద్య,వైద్యం అందరిని ద్రాక్షలా మారిందని ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు.దీంతో రోడ్డుకు మొరం వేసి మరమ్మతులు చేయవలసిందిగా సిఐ రమేష్ను ఎస్పీ ఆదేశించారు.అనంతరం గ్రామస్తుల కోసం ఏర్పాటుచేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఎస్పీ డివి శ్రీనివాసరావు,డి.ఎస్.పి రామానుజం,సిఐ రమేష్,ఎస్ఐ ప్రవీణ్లతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యకృష్ణ,సర్మేడి కొడిపే శంకర్,మాజీ సర్పంచ్ హన్మంతు,ఆదివాసీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో కళాకారులు పోషించిన పాత్ర అభినందనీయం

## - తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి రాష్ట్ర చైర్ పర్సన్ డా. వెన్నెల



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు, ప్రజా సంక్షేమ, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కాలం పూర్తయినందున నిర్వహించిన సంక్షేమ పథకాల వివరాలను ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు నిర్వహించిన ప్రజా



పాలన ప్రజా విజయోత్సవాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పోషించిన పాత్ర అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి రాష్ట్ర చైర్ పర్సన్ డా. వెన్నెల అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్య కార్యదర్శి ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని సారధి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులతో తె. సా. సా. రాష్ట్ర చైర్ పర్సన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో జిల్లా కళాకారులు కీలకమైన పాత్ర పోషించారని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారని, కార్యక్రమం విజయవంతానికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రజా ప్రయోజనకర పథకాల వివరాలను జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలకు వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు కొప్పర్తి సురేందర్, గుడిసెల బాపు,కోదాది సోమశేఖర్,మరప పురుషోత్తం, కుమ్మరి శ్రావణ్ కుమార్, గుండ శిరీష, గొల్లపల్లి శిరీష పాల్గొన్నారు.

# కడెం నీటిని ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలి

## - బీఆర్ఎస్ అధ్యక్షులు రాజారాం రెడ్డి



**జన్నారం, డిసెంబరు 19, సూర్య మేజర్ న్యూస్ :**
యాసంగి పంటకు కడెం ప్రాజెక్టు నీటిని ఎప్పుడు విడుదల చేస్తారో చెప్పాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుర్రం రాజారాంరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం జన్నారం లో మండల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజారాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతును అయోమయానికి గురి చేస్తున్నారని నీరును ఫలానా తేదీలలో విడుదల చేస్తామని చెపితే పోయేది ఏముందని, అలా కాకుండా ఎదురుదాడికి దిగడం ఎంతవరకు సమంజసం అన్నారు. అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఊరుకోబోమని, తాటాకు చప్పుల్లకు బెదరమని అన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను అరిగోస పెడుతుందని అన్నారు. ప్రజల పక్షాన కచ్చితంగా పోరాడుతామని నియోజకవర్గంలో పార్టీ ఇన్చార్జి జాన్సన్ నాయక్ నియోజకవర్గంలో పర్యటిస్తుంటే కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, జిల్లా మండల నాయకులు సుతారి వినయ్ కుమార్, సిటిమల భరత్ కుమార్, ఫజల్ ఖాన్, జాడి గంగాధర్, రాగుల శంకర్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, లెక్కల మల్లయ్య, బోర్లకుంట ప్రభుదాస్, నర్సింలు, వొల్లాల నర్సాగౌడ్, అల్లం నరేష్, కడార్ల నర్సయ్య, తదితరులు ఉన్నారు.

# అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**-నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునర్కార్ రాంబాబు**

**మంచిర్యాల టౌన్,డిసెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల ఐ బీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి అంబేద్కర్ గారి త్యాగాన్ని నేతకాని మహార్ సంక్షేమ సంఘం నాయకులు స్మరించుకున్నారు.నేతకాని మహార్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సునర్కార్ రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యంగం వల్ల హెూంమంత్రి అయిన అమిత్ షా రాజకీయాలకు అవసరమా అని సునార్కర్ రాంబాబు మండిపడ్డారు.బీజేపీ,అంబేద్కర్ భావజాలాన్ని అణిచివేసే కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు.బీజేపీ బడుగు బలహీన వర్గాల ఓట్ల కోసమే అంబేద్కర్ మంత్రం జపిస్తారని, నిండు సభలో అంబేద్కర్ కు వ్యతిరేకంగా మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు.అంబేద్కర్‌కు వ్యతిరేకంగా మాట్లాడే వాళ్లు రాజ్యాంగాన్ని గౌరవించినట్లు కాదని,ఆయనను వ్యతిరేకంగా చూసే పార్టీలకు ఈ దేశంలో పుట్టగతులు ఉండవని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షాకు రాజకీయాలలో ఉండే అర్హత లేదని,వెంటనే తన మంత్రిపదవికి రాజీనామాచేసి స్వర్గానికి వెళ్తే మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్, నేతకాని యువజన రాష్ట్ర అధ్యక్షుడు అనపర్తి యువరాజ్,ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు,జిల్లా అధికార ప్రతినిధి కొండకర్ల శ్రీనివాస్,జిల్లా నాయకులు జునుగూరు,లక్ష్మణ్ దావ,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.



## ఖానాపూర్ కోర్టును సందర్శించిన విజేత విద్యార్థులు

**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్‌లోని విజేత హై స్కూల్ విద్యార్థులు ఎడ్యుకేషన్ ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా ఖానాపూర్‌లోని కోర్టును గురువారం సందర్శించారు. ఈ




సందర్భంగా ఖానాపూర్ కోర్టు జడ్జి జితిన్ కుమార్‌ను కోర్టులో కలిసి, కోర్టులో జరిగే జడ్జిమెంట్ ప్రాసెస్ గురించి విద్యార్థులు అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు న్యాయ వ్యవస్థకు సంబంధించి అడిగిన పిల్, రిట్ , చిల్డ్రన్ ప్రొటెక్షన్, ఉమెన్ ప్రొటెక్షన్ , కోర్టులలోనీ పలు రకాలు తదితర ప్రశ్నలకు జడ్జి జితిన్ కుమార్ ఎంతో ఓపికగా విద్యార్థులకు సమాధానాలు చెప్పి, న్యాయ వ్యవస్థకు సంబంధించిన పలు విషయాలను వివరించడం జరిగింది. అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు జడ్జిను శాలువాతో సత్కరించారు . ఇందులో న్యాయవాదులు మంత్ర రాజం సురేష్,వెంకట్ మహేంద్ర,కిషోర్ నాయక్, భాషెట్టి శివ, వెంకటేష్, వెంకట రమణ, విజేత పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజేష్,సుధాకర్, సుష్మిత, ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవశాస్త్ర ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం


**సోన్,డిసెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలం సిద్దులకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు తగలపెల్లి నరేందర్ తన పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సంపద అనే విద్యార్థిని యొక్క ప్రజ్ఞాను గుర్తించి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనేటట్టు చేయడం జరిగింది. అనంతరం సంపద తన ప్రజ్ఞతో రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయున్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి,ఉపాధ్యాయులు కడారి దశరథ్,నరేందర్, భూమారెడ్డి,ముర్తూజాఖాన్ విద్యార్థులు పాల్గొన్నారు.



# కనీసం 50 శాతం నగదు చెల్లించని వారిపై కేసు నమోదు

**- జిల్లా అదనపు కలెక్టర్**
**సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**

2022-23 సంవత్సరం రబీ సీజన్కు సంబంధించి వేలంలో ధాన్యం కోటాను దక్కించుకున్న రైస్ మిల్లర్లు కనీసం 50 శాతం నగదు చెల్లించని వారిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరం రబీ సీజన్లో జిల్లాలోని రైస్మిల్లర్లు 63 వేల 144 మెట్రిక్ టన్నుల ధాన్యంకు వేలం పాడుకోవడం జరిగిందని, ఈ నెల 18వ తేదీ వరకు 16 శాతంతో 10 వేల 268 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే అందించడం జరిగిందని, ఇంకా 52 వేల 876 మెట్రిక్ టన్నులు బకాయి ఉన్నారని, లక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లాలోని 23 రైస్మిల్లర్లు వేలం సంబంధిత నగదు, నిర్దేశిత లక్ష్యం కనీసం 50 శాతం పూర్తి చేయని పక్షంలో ఈ నెల 21వ తేదీ శనివారం సంబంధిత మిల్లర్లు, పూచికత్తు ఉన్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 2022-23 రబీకి సంబంధించి 103 కోట్ల రూపాయల విలువ గల ధాన్యం బకాయి ఉన్నారని, ఈ విషయంపై తక్షణమే స్పందించని పక్షంలో నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ముధోల్‌లో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**ముధోల్,19డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను మండల కేంద్రమైన ముధోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఎస్సీ వర్గీకరణ, అఖిలపక్షం ఆద్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ



సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మించి దేశంలో కోట్లాది మంది అణగారిన వర్గాల గొంతుగా మారి అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన విశ్వ జ్ఞాని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి మీద ఈ దేశ నెంబర్ 2 నేత అని చెప్పుకునే అమిత్ షా అవమానకర రీతిలో వాక్యాలు చేయడం దురదృష్ట కరమని, వెంటనే ఆయన వాక్యాలు వెనక్కి తీసుకుని భారత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ లాగే నిత్యం అంబేద్కర్ మీద ప్రధాని మోడీ కి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమిత్ షా ను తన క్యాబినెట్ నుండి భర్తరఫ్ చెయ్యాలని,మొదటి నుండి అంబేద్కర్ మీద ఇష్ట రీతిన మాట్లాడడం భాజపా వారికి అలవాటే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణలు చెప్పని యెడల దేశ వ్యాప్తంగా భాజపాకు తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ సభ్యులు,అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి మైదానంను
## పరిశీలించిన ఏరియా జనరల్ మేనేజర్

**శ్రీరాంపూర్, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో నిర్వహించేసింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పనులను గురువారం ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ ప్రత్యక్షంగా పరిశీలించినారు.ప్రగతి మైదానంలో స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రదేశాన్ని, పరిశీలించి సూచనలు ఇచ్చినారు.అలాగే ప్రగతి మైదానం చుట్టూ నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ పనులను, ప్రత్యక్షంగా తనిఖీ చేసినారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, ప్రగతి మైదానంలో నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలు, అత్యంత ఘనంగా నిర్వహించాలని, దానికి కావాల్సిన అన్ని పనులను అన్ని విభాగాల అధికారులు సంయుక్తంగా కలిసి నిర్వహించాలని, వేడుకలను విజయవంతం చేయాలని, అలాగే ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు, వేడుకల రోజున, మంచినీరు, అలాగే క్యాంప్ ఫైర్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం సత్యనారాయణ,గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి , పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాతపై అమిత్ షా వ్యాఖ్యలు సరి కావు

**-బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్**

**వాంకిడి డిసెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాక్యాలు సరికావని, వెంటనే దళిత, బహుజన ప్రజలకు బహిరంగ క్షమాపన చెప్పాలని భారతీయ మహా సభ జిల్లా



అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి, ఎన్హెచ్-363పై రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, చట్టాల వల్లే అమిత్ షా కేంద్ర హెూం మంత్రి హెూదాలో ఉన్నారనే విషయాన్ని మర్చిపోయి అనుచిత వ్యాక్యాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఆయన వ్యాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్ గురించి తప్పుగా మాట్లాడినా, రాజ్యాంగం జోలికి వచ్చినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్ నిరసనకు మద్దతు తెలుపుతూ రాస్తారోకోలో పాల్గొన్నారు. అమిత్ షా వెంటనే హెూం మంత్రి పదవికి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ మండల అధ్యక్షుడు ఉప్రె జైరాం, అంబేద్కర్ సంఘం నాయకులు దుర్గం సునీల్, విలాస్, ప్రసాద్,వివిధ గ్రామాల బౌద్ధ బాంధవులు , శేఖర్, హిరీషన్ గేడం,తిరుపతి జాడె, ప్రతాప్ రామ్ టెంకే, మహేష్, హంసరాజ్, శ్యాంరావు. రోషన్, చింటూ, రమాబాయి మహిళా మండల్ గంగుబాయి కోబ్రాడే , కమల భాయ్, ఆర్థిక,తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా వాఖ్యలపై నిరసన

**పెంబి, డిసెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్:**

పార్లమెంట్లో కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్ పై చేసిన వాక్యలపై పెంబి మండల అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసారు. ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమితాషా డా. బిఆర్ అంబేద్కర్ మీద చేసిన వాక్యాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. దేశం కోసమే రాజ్యాంగంను రచించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ పై అమితాషా వాక్యలు సిగ్గు చేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, మల్లెపెల్లి స్వామి, బోరె రమేష్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు గోదూరి బద్దయ్య, గోదూరి మల్లేష్,దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆరె రాజేందర్,నాణేష్, ధర్మ రాజు, వంశీ,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# సోయా కొనుగోళ్లలో చేతివాటం ప్రభుత్వానికి భారీ నష్టం





**బోథ్,డిసెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**
బోథ్ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో గల సోయా కొనుగోలు కేంద్రంలో డిసెంబర్ 4,5 తేదీలలో జరిగిన సోయా కొనుగొల్లలో భారీ అవకతవకలు జరిగినట్టు, పిఏసిఎస్ డైరెక్టర్లు గొర్ల రాజు యాదవ్,డి నారాయణ,లోలం పోశెట్టి ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 4,5తేదీలలో సోయాబీన్ కొనుగోళ్లకు చివరి తేదీలు కావడంతో పిఏసిఎస్ చైర్మన్ కదం ప్రశాంత్ దళారుల దగ్గర నుంచి దాదాపుగా 7 వేల కుంటాల్ల సోయాబీన్ పంటను ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా దగ్గరుండి కొనుగోళ్ళు జరిపించినట్టు ఆరోపించారు. అధికారులు దృష్టి పెట్టి విజిలెన్స్ వారితో తనిఖీ చేయించి ప్రభుత్వానికి కొన్ని కోట్లలో నష్టం జరగకుండా కాపాడాలని అన్నారు.డిసెంబర్ 4, 5 తేదీలలో జరిగిన కొనుగోల్లను మరోసారి విజిలెన్స్ అధికారులతో తనిఖీ చేయించి తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. సోయా కొనుగోలలో జరిగిన అవకతవకలపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

### అయ్యప్ప స్వాములు
## క్షేమంగా ప్రయాణించండి
### -భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్

**భైంసా టౌన్,డిసెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**
కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి వాహనాల్లో వెళ్లే స్వాములు క్షేమంగా ప్రయాణించాలని భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ సూచించారు.గురువారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో భైంసా కాలనీ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వాహనాల్లో శబరి యాత్రకు వెళ్లే స్వాముల కొరకు ఉచితంగా ప్రథమ చికిత్స కిట్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో శబరిమలకు వెళ్లే స్వాములు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని పేర్కొన్నారు.అదేవిధంగా వాహన చోదకుల




అతివేగమే ప్రమాదానికి కారణమైన విషయాన్ని మరవద్దని సూచించారు.రాత్రి సమయాల్లో ప్రయాణించే సమయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు.యాత్రకు వెళ్ళే ముందు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని అన్నారు.ముఖ్యంగా దూర ప్రయాణం కావడంతో డ్రైవర్లు సైతం వేగంపై నియంత్రణ ఉంచుకోవాలని పేర్కొన్నారు.అలాగే శబరిమలై వెళ్లే స్వాములకు అయ్యప్ప సేవా సమితి సభ్యులు ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మికంతో పాటు సేవాభావం సైతం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ఆశమొల్ల మోహన్,గురుస్వాములు శివాజీ,భూమేష్, సాయిబాబా,సర్కిల్ సిఐలు,అయ్యప్ప సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20వ తేదీ నుండి పాఠశాలల సమయం మార్పు
### -జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 19 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**
ప్రస్తుతం నెలకొన్న వాతావరణం, విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఉపాధ్యాయ సంఘాల నాయకులు అందించిన ప్రాతినిధ్యం ప్రకారం ఈ నెల 20వ తేది నుండి పాఠశాలల సమయంలో మార్పు చేసినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:15 గంటల వరకు కొనసాగుతున్న పాఠశాలల సమయం నూతన సమయం ప్రకారం ఉదయం 9:40 నిమిషాల నుండి సాయంత్రం 4:30 వరకు కొనసాగుతాయని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, ప్రైవేట్ యాజమాన్యాలకు క్రింద నిర్వహిస్తున్న పాఠశాలలు నూతన సమయపాలన పాటించాలని, మండల విద్యాధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పని చేసి నూతన సమయాన్ని అమలు చేయాలని తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఇదే సమయం కొనసాగుతుందని తెలిపారు.

### జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల
## మౌలిక వసతులను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి
### - జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ పై ఆగ్రహం

**బెల్లంపల్లి, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**
తాండూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులాన్ని గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్,మౌలిక వసతులను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో స్థానిక ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవడంతో స్థానికంగా ఉండాల్సిన ప్రిన్సిపాల్ వరంగల్ నుండి రాకపోకల ద్వారా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న విషయాన్ని గ్రహించిన డీఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈవో సందర్శన విషయాన్ని తెలుసుకున్న ప్రిన్సిపాల్ తను లీవ్ లో ఉన్నట్లు బోధన సిబ్బందికి లేఖ ద్వారా తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలలో అందుబాటులో ఉన్న గదుల సంఖ్య, మరుగుదొడ్లు, స్నానపు గదులు, వంటశాల మొదలైన అన్నిటిని పరిశీలించారు.అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలను సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం తాండూర్ కు షిఫ్ట్ చేయడానికి గల అవకాశాలను కూలంకషంగా పరిశీలించారు. జిల్లా విద్యాధికారి యాదయ్య మాట్లాడుతూ పరిశీలించిన అంశాలపై నివేదిక రూపొందించి జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందన్నారు. అయన వెంట తాండూరు మండల విద్యాధికారి మల్లేశం,సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి, పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగచంద్ర ఉపాధ్యాయులు ఉన్నారు.



### రక్తదాన శిబిరాలు నిర్వహించాలని
## వినతి పత్రం అందజేత

**శ్రీరాంపూర్, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి రక్తదాన శిబిరాలు నిర్వహించాలని గురువారం శ్రీరాంపూర్ జిఎం ఎల్. వి సూర్యనారాయణకి వినతిపత్రం అందజేశారు.ఈ




సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో, తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించాలని, జనరల్ మేనేజర్ నీ కోరడం జరిగిందని అన్నారు.సింగరేణి ఆధ్వర్యంలో మందమర్రి,శ్రీరాంపూర్ ఏరియాలలో,కారుణ్య నియామకాల ద్వారా వచ్చిన నూతన కార్మికులతో, ప్రతి నూతన బ్యాచ్ రక్తదాన శిబిరాలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## షిర్డీలో బెల్లంపల్లి సాయి భక్తుల పల్లకి సేవ

**బెల్లంపల్లి, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**
షిరిడిలో బెల్లంపల్లి సాయి భక్తులు పల్కి నివార్ నుండి సాయిబాబా ఆలయం వరకు 300 మందితో పల్లకి సేవ కార్యక్రమంలో సాయి భక్తులు ఆటపాటతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సాయిబాబా ఆలయ చైర్మన్ ఆవునూరి దుర్గయ్య, ఆలయ సభ్యులు ఆకుల కుప్పుస్వామి, ఎనగందుల దత్తు, సుద్దాల శ్రీనివాస చారి, కుంభాల రాజేష్, ఏనుగు హేమలత, లలిత, సాహితీ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి
### - మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి

**ముధోల్,19డిసెంబర్.సూర్య మేజర్ న్యూస్**
కాంగ్రెస్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి స్పష్టం చేశారు. గురువారం ముధోల్ మండల కేంద్రంలో మంజూరైనా నిధులకు సంబందించిన ప్రొసీడింగ్ కాపిలను విడుదల చేశారు. ఉమ్మడి ముధోల్ మండలానికి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ నారాయణ రావు పటేల్ ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, డ్రైనేజిల నిర్మాణానికి ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా 38 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారని వాటి ప్రొసీడింగ్ కాపీని విడుదల చేశామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా సీసీ, డ్రైనేజిల కొరకు మొత్తం 4 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చారని పేర్కొన్నారు.పదవిలో ఉన్న లేకున్నా మాజీ ఎమ్మెల్యే నిత్యం ప్రజల సేవలకి ప్రాధాన్యతనిస్తున్నారని వారి కృషిని ప్రజలు గుర్తించాలని తెలిపారు.నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలున్న పరిష్కారానికి కృషి చేస్తున్నారని వెల్లడించారు. రానున్న రోజుల్లో సైతం అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నిలపడానికి కార్యాచరణతో ముందుకెళ్తున్నారన్నారు. నిధులు మంజురు చేసిన మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పతంగే, అజీజ్, పల్లోళ్ల నాగేష్, సోషల్ మీడియా కన్వీనర్ నజీమ్, మండల యూత్ అధ్యక్షులు దుడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి అవార్డులు సాధించిన అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ డిసెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

జాతీయస్థాయిలో అవార్డులు సాధించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో అభినందించారు. ప్రశంసా పత్రం, జ్ఞాపికలను కలెక్టర్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జాతీయ స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. జిల్లాకు రెండు విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు రావడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ముమ్ముందు మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అవార్డులు అధికారుల పనితీరుకు కొలమానమని తెలిపారు. కాగా నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గణపతి మహిళా స్వయం సహాయక






బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమీకృత వ్యవసాయ క్షేత్రానికి, ఉపాధి హామీ పథకంలో భాగంగా అధిక పని దినాలు కల్పించినందుకు గాను పెంబి మండలం ఇటిక్యాల గ్రామ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు,ఉపాధి హామీ కూలీల అవార్డులులభించాయి. ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఎం ఎం. విజయలక్ష్మి, కొండాపూర్ గ్రామ గణపతి స్వయం సహాయక మహిళా సంఘం సభ్యురాలు నవాత్ లక్ష్మి, నిర్మల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు నేరెళ్ల ఉమ, వివోఏ దానిమెల సుజాత, అడ్డిగ బోసు, ఆర్.సంతోష్ కుమార్, పి. నర్సయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్ క్లెయిమ్స్,
# భవిష్యనిధిపై సమీక్ష సమావేశం

**మందమర్రి, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కార్మికులకు సంబంధించిన కొత్త పెన్షన్ క్లెయిమ్స్,




ప్రావిడెంట్ ఫండ్, సీఎంపిఎఫ్ (భవిష్య నిధి) తదితర అంశాలపై మందమర్రి ఏరియా యూనియన్ నాయకులు, అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఓ టు జిఎం విజయ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్-1 హరి పచౌరి పాల్గొని యూనియన్ నాయకులు, అధికారులతో పలు అంశాలతో కూడిన సమస్యలపై, చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎంఎఫ్ & ఎఆర్ వివిఎస్ ఆర్ కే ప్రసాద్, డివైపిఎం ఎండి ఆసిఫ్, యూనియన్ నాయకులు, అన్ని గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులంతా విద్యకు,
# క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి

### - సీఎం కప్ పోటీల ముగింపు వేడుకల్లో
### - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులంతా విద్యకు, క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ పోటీల ముగింపు వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈనెల 16 వ తేదీ నుంచి నేటి వరకు నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు పతకాలను, కప్పులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడా పోటీల్లో విజయం సాధించకపోయినప్పటికీ, పోటీల్లో పాలుపంచుకోవడం కూడా గొప్ప విషయమని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడలను తమ జీవితంలో భాగస్వామ్యం







చేసుకోవాలన్నారు. క్రీడల ద్వారా మానసిక శారీరక ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. క్రీడల్లో అందించు పలు ధ్రువీకరణ పత్రాలు భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎసిఈజి పద్మ, జిల్లా ఒలంపిక్స్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ శ్యాముల్, ఎస్ జి ఎఫ్ రవీందర్ గౌడ్, సెక్రటరీ విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి ద్వార
# నాణ్యమైన దిగుబడులు

### - వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్

**మందమర్రి, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**



విత్తన శుద్ధి ద్వార నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ అన్నారు. మందమర్రి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో విత్తన శుద్ధికి అనుసరించవలసిన విధానాన్ని ప్రదర్శనా పూర్వకంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాల ద్వారా ఆశించే పురుగులు, తెగుళ్లను నివారించుటకు, అదేవిధంగా మొలక దశలో నేలలో ఉండే కీటకాలు, నేల ద్వారా సంక్రమించే వివిధ శిలీంధ్రాల, బాక్టీరియా తెగుళ్ళతో పాటు వివిధ కీటకాలను ఆదిలోనే అదుపులో ఉంచుకోవడమే కాక రైతుకు పెట్టుబడి తగ్గి పర్యావరణ హితంగా ఉంటుందని తెలిపారు. రైతులు విత్తనాలు విత్తుకొనేముందు తప్పనిసరిగా వితనశుద్ధి చేసుకోవాలని, ఈ విదంగా చేయడం ద్వారా ఎక్కువ విత్తనాలు ఒకే రీతిలో మొలకలు వచ్చి త్వరగా



ఎదుగుతాయని, విత్తనం ప్రతికూల పరిస్థితుల్లో కూడ పంట ఒకే తీరులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముత్యం తిరుపతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు -చిప్పకుర్తి శ్రీనివాస్.

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఆవరణలో పార్లమెంటు లో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ



మేధావి,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అంబేద్కర్ ప్రపంచంలోనే గొప్పదైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారు,ఆ రాజ్యాంగం ఫలితంగానే అమిత్ షా నేడు కేంద్రమంత్రిగా కొనసాగుతున్నారని అన్నారు. దానిని మర్చిపోయి అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని,ఆ వ్యాఖ్యలు కేవలం అంబేద్కర్ పై జరిగిన దాడి కాదని యావత్ భారత దేశ ప్రజలపై,భారత రాజ్యాంగాన్ని గౌరవించే వారిపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. అమిత్ షా తాను చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని భారతదేశ ప్రజలకు బహిరంగ క్షేమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాలాజీ,గణేష్,రాజు,సంతోష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

**బెల్లంపల్లి, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్సీల వర్గీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీ ముట్టడి వెళుతున్న 11 మంది మాల మహానాడు నాయకులను బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య ఆధ్వర్యంలో పోలీసులు వీరిని అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల గోపి, పట్టణ నాయకులు బందెల మురళి,అంగూరి సుభాష్, గీస రాజేశం,సబ్బని అరుణ్, సబ్బని రాజనర్సు, కాసర్ల యాదగిరి, ఎరుకల నర్సింగ్, కనకరాజు ల తోపాటు మరో ఇద్దరు ఉన్నారు.



సూర్య

శుక్రవారం 20 డిసెంబర్ 2024

# ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ నూతన డైట్ చార్జీల ప్రకారమే భోజనాన్ని అందించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ డిసెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ నూతన డైట్ చార్జీల ప్రకారమే భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో సంక్షేమ శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా భోజనాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భోజనానికి నాణ్యమైన కూరగాయలను, సరుకులను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులంతా నిరంతరం వసతి గృహాలను సందర్శిస్తూ, విద్యార్థులకు అందిస్తున్న భోజన వివరాలను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. పెంచిన డైట్ చార్జీల మెనూ లిస్ట్‌ను ప్రతి హాస్టల్‌లో ప్రదర్శించాలన్నారు. విద్యార్థులందరికీ అన్ని పూటలా మెనూ ప్రకారం మాత్రమే భోజనాన్ని అందించాలన్నారు. వంట సిబ్బందికి శిక్షణలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,డిఈ ఓ రామారావు, సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, మోహన్ సింగ్,అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ అనారోగ్యం పాలు అవుతున్నవేల అధికారులదృష్టి వీరిపై లేదా..?

**నిర్మల్ డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

అర్ధరాత్రి చిమ్మ చీకటి చలిలో తమ ఆరోగ్యాన్ని సైతం



లెక్కచేయకుండా నిరసన ప్రదర్శన చేస్తున్న ఆరోగ్యశాఖ,వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ.ఎ ఎన్ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు,వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు,ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో 2024 డిశంబర్ 19,20 తేదీలలో 48 గంటల నిరసన కార్యక్రమం 33 జిల్లాల వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారుల కార్యాలయాల ముందు జరుగుతుంది, కావున తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎం సిస్టర్స్ చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ చలితీవ్రతను సైతం లెక్కచేయకుండా నిరసన ప్రదర్శన జరుపుతున్నారు.

## పట్టణంలోని మార్కెట్ ప్రాంతాలలో పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని మార్కెట్ ప్రాంతాలలో పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం మున్సిపల్,



పోలీస్ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పార్కింగ్ కూరగాయలు, పండ్లు, పూలు, ఇతర వీధి వ్యాపారస్తులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగి విధంగా రోడ్లపై వ్యాపారాన్ని నిర్వహించరాదన్నారు. పట్టణంలో పార్కింగ్ సమస్య అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, పార్కింగ్ సమస్యను తీర్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. షాపింగ్ మాల్, ఇతర వ్యాపార సముదాయాలలో వారి వారి పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి వ్యాపారస్తులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. చేపల మార్కెట్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పిడి సుభాష్, పోలీస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్ వైస్ చైర్మన్ చౌహాన్ శేషారావుకు సన్మాన కార్యక్రమం

**ఇచ్చోడ, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని కోకోస్ మన్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రెసిడెంట్ శివకుమార్ అలాగే మండల్ ఎస్సీ సెల్ చైర్మన్ పట్ల గోవర్ధన్ కలిసి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సత్యవతి కోటేశ్వర్ అలాగే వైస్ చైర్మన్ చౌహన్ కేషారావు లను కలిసి గురువారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మైముద్ ఖాన్ , మండల ప్రెసిడెంట్ కల్లెం నారాయణ రెడ్డి,బోథ్ నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా,టౌన్ ప్రెసిడెంట్ ఠాగూర్ విజయ సింగ్,ఆశన్న ,ఈశ్వర్,శివకాంత్ మేస్త్రం రెడ్డి,మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## డిఎంహెచ్ఓ కార్యాలయాల ముందు 48 గంటల నిరసన ప్రదర్శన జయప్రదం చేయండి

**- తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ-హైదరాబాద్.**

**నిర్మల్ డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ.ఎ ఎన్ఎంలు,అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు,వైద్య విధాన





పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు,ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో 2024 డిశంబర్ 19,20 తేదీలలో 48 గంటల నిరసన కార్యక్రమం 33 జిల్లాల వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారుల కార్యాలయాల ముందు జరుగుతుంది, తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎం సిస్టర్స్ అందరు తప్పకుండ పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగ సంఘాల పోరాట కమిటి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బెల్లంపల్లిలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**- పదవి నుంచి తొలగించాలని డిమాండ్.**

**- అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం.**

**బెల్లంపల్లి, డిసెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను పదవి నుంచి తొలగించాలని మాదిగ హక్కుల దండోరా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రోజున మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకు ముందు తెలంగాణ మాల మహానాడు నాయకులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మతోన్మాద విధానాలను అవలంబిస్తూ దళితులను, గిరిజనులను కించపరిచేలా పాలన సాగిస్తుందని ఆరోపించారు. దళిత గిరిజనుల వ్యతిరేకి అమిత్ షా కు మంత్రివర్గంలో కొనసాగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ కుల దండోరా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలక రాజనర్సు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకునూరి రాజ్ కుమార్, కుషణపల్లి నారాయణ,ఎల్తూరి శంకర్, వేముల మల్లేష్,అరేపల్లి రమేష్, ఎనగందుల శివాజీ, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు రత్నం ఐలయ్య దాసరి బానయ్య, కుషణపల్లి నారాయణ, ఎళ్తూరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మార్వో

**జన్నారం, డిసెంబరు 19, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం చింతగూడ సివిల్ విండో ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం స్థానిక తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి సందర్శించారు. కేంద్రంలో నిలువ ఉన్న ధాన్యం విక్రయించే రైతులతో మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యం యజమానులకు ఎప్పటికప్పుడు జాప్యం చేయకుండా డబ్బులు చెల్లించాలన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్ పెక్టర్ భానుచందర్, సింగిల్ విండో కార్యదర్శి రాజా రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ ,గ్రామపంచాయితీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఆత్రం సుగుణక్క, విశ్వ ప్రసాద్ రావు

**జైనూర్ డిసెంబర్ 19 మేజర్ సూర్య న్యూస్**

ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.సోమవారం డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు తో కలిసి పలు మండలాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.జైనురు, సిర్పూర్ యు లింగాపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు,గ్రామపంచాయితీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే..ఆర్థిక సర్దుబాటు చేసుకుంటూ అంచలంచలుగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని,ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత కరెంట్,500 రూపాయలకు వంట గ్యాస్,రెండు లక్షల లోపు రైతురుణ మాఫీ అమలు చేస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో జైనూర్ మార్కెట్ చైర్మన్ కుడిమేత విశ్వనాథరావు,జైనూరు మండల అధ్యక్షులు ముఖిద్,లింగాపూర్ మండల అధ్యక్షులు లోకేందర్,మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ,గంగారాం,శేకు,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

